REGD NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

17-5-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 20

# రాష్ట్ర రాజకీయాలు

## సంజీవయ్య స్వాగతానికి చెన్నారెడ్డి హాజరు కావడంపై వూహాపోహలు, వ్యాఖ్యానాలు

హైదరాబాదు లేఖ
మా విలేఖరి

తెలంగాణాలో యెవరు యెవరివర్గం వారో తెల్పి చెప్పటం కష్టం. ఇక్కడి కాంగ్రెసువాదులలో మనిషికొకవర్గం; ఒక వర్గానికి ఒకవర్గానికిమధ్య వచ్చిగట్టిపేసినా భగ్గుమనేటంత వైరుధ్యం బహుకాలంగా స్థిరపడిపోయింది.

శ్రీ సంజీవయ్య నాయకత్వంలో విశ్వాసము ప్రకటించే వి. బి. రాజు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్‌బాపూజీ నాయకత్వం విషయంలో రుసరుసలు బయలుదేరినట్లు వినికిడి. అట్లే సూకలవర్గంలో అన్నదమ్ములు రామచంద్రారెడ్డి, నరోత్తమరెడ్డి గారలిరువురివి భిన్నాభిప్రాయాలు, భిన్నమార్గాలు అన్నది యెల్లరకు తెలిసిందే. అట్లే ఇటు మంత్రివర్గీయులనబడేవారిలో మంత్రి చెన్నారెడ్డి, లక్ష్మీనరసయ్యలది ఒకదారి; మాజీమంత్రి జె. వి. నరసింగరావుగారిది వేరొకదారి. వీరెవ్వరికి అందకుండా, పొందకుండా నడుస్తుంటారు మంత్రిణి సదాలక్ష్మి. రవాణామంత్రి గురుమూర్తి



భూమికి 100 మైళ్లు 160 మైళ్ళ వరకు ఎత్తున గంటకు 17500 మైళ్ల వేగంతో 34 గంటలలో అంతరిక్షంలో ప్రయాణాన్ని 22 సార్లు చుట్టి (షుమారు 6 లక్షల మైళ్లు) క్షేమంగా క్రిందికిదిగిన అమెరికా వ్యోమగామి గార్డన్ ఎల్ కూపర్ (వయస్సు 36 సం.). కూపర్ తన యాత్రకు ముందు వ్యోమయాన ప్రత్యేక దుస్తులను ఒకరి సహాయంతో తొడుగుకోవడం పై చిత్రంలో చూడవచ్చు.



6 వ తేది వెంకటగిరిలో తనకు జరిగిన సన్మానం సందర్భంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర సహకారసంఘాల రిజిస్ట్రారు శ్రీ జి. చంద్రశేఖరం నాయుడుగారు. వారికి ఎడమవైపు వెంకటగిరి సమితి అధ్యక్షుడు శ్రీ పాతికేటి జె కటస్వామిరెడ్డి, కుడివైపు శాసనసభ్యుడు శ్రీ అల్లం కృష్ణయ్య. (ఈ సన్మాన సభ వివరాలు 4 వ పేజీలో చదవండి.)

# తెలంగాణాలో రెడ్డిద్వయం పోటీ: రఘురామయ్య నాయకత్వ ప్రసక్తి

వరొకదారి. ఈవిధంగా తెలంగాణా నాయకులు దలామణి అవుతున్నవారిది తలకొకదారిఅయింది. వారి వారి మధ్యగల వైరుధ్యాలను అనరాడుకుని మంత్రివర్గీయులలోనుంచి యెవరైనా చేతికి చిక్కకపోతారా అని వి. బి. రాజుగారు పాటిస్తుంటేస్తున్నారు. శ్రీ సంజీవయ్యగారి పర్యటనలో ఆయన అంతగా అసక్తిచూపడానికి ఇదే ప్రధానకారణం. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని యేదోవిధంగా చేజిక్కించుకోవాలనే పేరాశతో వారు కొత్తపాటికలను, సమ్మోహనాస్త్రాలను ప్రయోగిస్తున్నారు. కాని నాకుతెలిసినంతవరకు వారి అస్త్రప్రయోగాలకు యెవ్వరూ యింతవరకు లోనుగాలేదు.

శ్రీ సంజీవయ్యగారు తెలంగాణా పర్యటనకై 10 తేది యిక్కడకు వచ్చినప్పుడు ఆయనకు విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చిన మంత్రివర్గీయులలో చెప్పుకోతగినవారు మంత్రి చెన్నారెడ్డి గారొక్కరే. ఉద్యోగధర్మంరీత్యా ప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్యగారు స్వాగతమిచ్చారు. మనసులోనుండి పొంగి

దేశాన్ని పటిష్ఠం చెయ్
ధీమాగా శత్రువు
సవాలును ఎదుర్కో

వచ్చే ప్రేమతో కార్యదర్శులు వెంకట్రావు, బొక్కారావులు స్వాగతంయిచ్చారు. అంతే.

శ్రీ చెన్నారెడ్డిగారు విమానాశ్రయంకు వచ్చి కాంగ్రెస్‌అధ్యక్షుని స్వాగత కార్యక్రమంలో పాల్గొనడాన్ని యిక్కడి రాజకీయజ్ఞులు బహువిధ వూహాపోహాలతో వ్యాఖ్యానిస్తున్నారు. గత పర్యాయం శ్రీ సంజీవయ్య యిక్కడకు వచ్చినప్పుడు ఆయన మంత్రి రామచంద్రారెడ్డి వీడ్కోలు యిచ్చేందుకు విమానాశ్రయముకు వెళ్ళినప్పుడు బయలుదేరని ధర్మసంకటాలు శ్రీ చెన్నారెడ్డి విషయంలో బయలుదేరకుంపోవడనియముగ కనిపించవచ్చును. దీన్ని పురస్కరించుకుని మంత్రివర్గీయులంతా ఒకటిగారని, వారిమధ్య రుసరుసలు పైకి పొక్కుతున్నాయని, వి సి సి యెన్నికలు వస్తున్న యీ సమయంలో అవి మరీ పైకివస్తున్నాయని మాజీమంత్రివర్గీయులు ఆశ, ఉత్సాహోపస్తులు చూపుతున్నారు.

శ్రీ చెన్నారెడ్డిగారు చాలా తెలివైన మనిషి. నిండుకుండవంటి ఆయన మనసులోని మర్మమేమిటో అప్తులకుకూడా అంత తేలికగా అవగతంగానంతటి గంభీర రాజకీయజ్ఞుడు. అలాంటివ్యక్తి వెనుకముందులు, లాభనష్టాలు బేరిజు వేసుకోకుండా, రాజ

—కొరవ 7 వ పేజీలో

# సంజీవరెడ్డి స్వర్ణోత్సవం: 50 వేల నిధి బహూకరణ

ఈనెల 19 తేదికి మన ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి 50 సంవత్సరాలు నిండి, అరవయ్యోపడిలో పడతారు. రాజాజీలోని చతురితను, పట్టాభిలోని బుద్ధికుశలతను, ప్రకాశం పంతులులోని ధైర్యసాహసాలను,



కళా వెంకట్రావులోని రాజకీయ చదరంగ ప్రతిభను, ఆచార్య రంగాలోని కైతు బాంధవ్యమును తలాయింత పంచుకుని, రాజకీయ నాయకుడుగా, ఆయన ఈనాడు రాణించారు. ఆంధ్ర ముఖ్యమంత్రు లందరిలోనూ యీయన పరిపాలనా దక్షుడు అనిగూడా అనిపించుకో గల్గారు.

వచ్చేనెల మధ్యంలో శ్రీ సంజీవరెడ్డి గారి స్వర్ణోత్సవాలు జరిపేందుకు జంటనగరాలలో ఒక బలమైన కమిటీ యేర్పడింది. మంత్రి లక్ష్మీనరసయ్య యీ స్వర్ణోత్సవ సంఘానికి అధ్యక్షులు. స్వర్ణోత్సవ సందర్భంగా 50 వేల నిధిని శ్రీ సంజీవరెడ్డికి సమర్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ మొత్తాన్ని వారు కాంగ్రెస్ సంఘాలకు, అనుబంధ, సోదర సంఘాలకు విరాళంగా యిస్తారట.

నిర్మల రెడ్‌లేబిల్
కాఫీ పొడి
ఒకసారి వాడిచూడండి.
* * * *
ఒక వారమునకు సరిపోయే కాఫీపొడిని మాత్రమే కొనండి.
నిర్మల కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు—నెల్లూరు



# 'విజయ' వివాహాలు

## రెండునెలలపాటుసాగిన ఏర్పాట్లు: మున్నెన్నడూ రానంతమంది ఆహూతులు

మే నెల 5 వ తేదీన 'విజయా' నాగిరెడ్డిగారి కుమారుడు, కుమార్తెల వివాహాలు అత్యంత వైభవంగా జరిగిన విషయం గత వారం తెలియచేశాను.

సాధారణంగా మన ఇళ్ళల్లో పెళ్ళి జరగబోతున్న దంటేనే ఎన్నాళ్ళముందు నుంచో సన్నాహాలుచేస్తుంటాం. అలాంటిది అఖిలభారత ఖ్యాతినిపొంది, ఇటు సినిమా పరిశ్రమలోనేకాక, అటు ప్రభుత్వంలో కూడా అందరి మన్ననలను పొందిన శ్రీ నాగిరెడ్డిగారింట రెండు పెళ్ళిళ్ళు జరుగబోతున్నాయంటే ఎంత హడావుడి పడాలి, ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి!

రెండు నెలల క్రితం నేను చందమామ బిల్డింగ్స్‌లోకి వెళ్ళినప్పుడే ఆర్టిస్టులు, ఆహ్వాన పత్రికల డిజైన్ల విషయంలో తీవ్రంగా యోచన చేస్తున్నారు. నాగిరెడ్డిగారికి మంచి 'టేస్ట్' ఉంది. ఖర్చు ఎంతైనా పని 'నీట్'గా ఉండాలి. ఎవరూ వేలెత్తి చూపకూడదు. ఆహ్వాన పత్రికలు అద్దాగే తయారైనవి. ఏ డిపార్టుమెంటుకు ఆ డిపార్టుమెంటుగా ఆహూతుల జాబితాలు తయారు చేయబడినవి. ఏ ఒక్కరికీ లోటు లేకుండా సిబ్బంది అహోరాత్రులూ పనిచేసింది.

మద్రాసులో 3వ తేదీ నుంచి వివాహాలు చూసినా నాగిరెడ్డిగారింట పెళ్ళిళ్ళకు వచ్చినవారే. వీరందరికీ పెళ్ళివారు కార్లు కూడా ఏర్పాటు చేశారు. ఆంధ్రదేశం నుంచే కాకుండా యావద్భారతదేశం నలుమూలలనుండీ ఆహూతులు వచ్చారు.

ఆదివారం 5 తేదీ ఉదయం చందమామ బిల్డింగ్స్ ఆవరణలో బ్రహ్మాండమైన పందిరివేశారు. పందిట్లో కళ్యాణ మండపం అమర్చబడింది. దానిని రెండు భాగాలుగా విభజించారు. లగ్న సమయానికి వధూవరుల జంటలను ముందు యూనిఫారంలోని బ్యాండ్ వాద్యగాళ్ళు మేళం వాయిస్తుండగా నాగిరెడ్డిగారి బంధుకోటితో పాటు సినిమాతారలు లక్ష్మీరాజ్యం, కాంతకుమారి, ఋష్యేంద్రమణి, సావిత్రి తదితరులంతా వెంటవచ్చారు. కళ్యాణమంటపాన్నై వధూవరులు జంటలు ఆసీనులుకాగా, పురోహితులు వేద శాస్త్రోక్తంగా వివాహకాండ జరిపారు.

ఉదయం లగ్నానికి మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్, డాక్టరు పి. వి. రాజమన్నార్ వచ్చి, ముందువరుసల్లో కూర్చున్నారు. నాగిరెడ్డిగారి మనుమడు తాతగారితో వచ్చి కామరాజ్ ప్రక్కనే కూర్చున్నారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఎనిమిదవ వరుసలో కూర్చుని వివాహతంతు తిలకించారు.

వచ్చిన పిన్నా పెద్దలందరినీ నాగిరెడ్డిగారు మెయిన్‌గేట్‌లోనే రిసీవ్ చేసుకుని లోనికి తీసుకువచ్చారు. ఆహూతుల పైన ఆయన చూపిన శ్రద్ధకు అందరూ ఆశ్చర్యపోయారు.

ఉదయం 6-45 గంటలకు లగ్నమంటే సినిమాతారలు ఏడుగంటలు కాల్‌షీట్‌కు హాజరైనట్టుగా బయలుదేరవలసి వచ్చింది. గిరిజ నిద్రలేవగానే సరాసరి లగ్నానికే వచ్చినట్లుంది. ఎందుకంటే ఆమె పెళ్ళి కోసం ప్రత్యేకంగా టాయిలెట్ అయి వచ్చినట్టుగాలేదు.

భానుమతి, ఆమెతర్వాత రామకృష్ణకూడా ఏడుగంటలకల్లా వధూవరులకు 'ప్రెజెంట్స్' తీసుకుని వచ్చారు. ఎందుకంటే సాయంకాలం గార్డెన్స్‌లో రిసెప్షన్‌కు ఆమె వచ్చే అవకాశంలేదు. అర్రాత్రే ఆమె వేసవి విశ్రాంతికి కొడైకెనాల్ వెళ్ళిపోతోంది.

సినిమా తారలే కాకుండా ఎంతోమంది ప్రభుత్వోద్యోగులు, రాజకీయ నేతలు, మంత్రులు ఈ వివాహాలకు వచ్చారు.

సాయంకాలం ఆరుగంటలకు విజయా గార్డెన్స్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయబడింది. రిసెప్షన్‌కు వచ్చినవారి ఆనందానికి ఎల్. విజయలక్ష్మి నృత్య ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడిందిగాని, ఆ వచ్చినవారు సినిమాపాటీ నటులను చూద్దామనే త్రొక్కిడిలోనే ఉన్నారుగాని, విజయలక్ష్మి ప్రదర్శనమీదే ఆసక్తి ఎవరిలోనూ ఉన్నట్లు కనిపించలేదు.

'శారద'

'అమెరికన్ పద్ధతి'లో పార్టీ ఏర్పాటు చేయబడింది. చిన్నా పెద్దా తారతమ్యం

—కొరవ 10 వ పేజీలో



శ్రీ నాగిరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి శారద—
చిరంజీవి కేశవచంద్రారెడ్డి (నార్త్‌ఆర్కాటుజిల్లా తిరుపత్తూరు)



శ్రీ నాగిరెడ్డిగారి కుమారుడు శ్రీ విశ్వనాథరెడ్డి—
శ్రీ ఎన్. ఆర్. రెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి శకుంతల

## నెల్లూరు పెండ్లిండ్లు

### లక్ష్మణరావు — రామసుబ్బమ్మ

జయ ప్రొడక్షన్సు అధిపతి, నాటకకర్త, నటుడుఅయిన శ్రీ కొండేటి సుబ్రహ్మణ్యం, తన తమ్ముడు శ్రీ లక్ష్మణరావు బి. ఏ. కి, శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారి కుమార్తె సౌభాగ్యవతి రామసుబ్బమ్మకు 2 తేదీ శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో వివాహం జరిపారు.

### కృష్ణయ్య — జ్యోతి

నెల్లూరుతాలూకా వాసి, ఇంగ్లండులో కూడా శిక్షణపొంది, దుర్గాపూరు ఉక్కు కర్మాగారంలో సీనియర్ ఇంజనీరుగా పని చేస్తున్న శ్రీ వి. ఆర్. కృష్ణయ్య బి. ఇ. (మెక్) కు; మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి కుమార్తె సౌభాగ్యవతి జ్యోతి బి. ఎస్‌సి. కి, 4 తేదీ విజయవాడ లోని వధువు గృహమున వివాహమహోత్సవం జరిగింది.

### యమునమ్మ — సుబ్బారెడ్డి

కావలితాలూకా కాగొల్లు, శ్రీ నెల్లూరు చంద్రారెడ్డిగారి పుత్రిక సౌభాగ్యవతి యమునమ్మకు, రేబాల శ్రీ ఎర్రంరెడ్డి లింగారెడ్డిగారి పుత్రుడు, జూనియర్ ఇంజనీరు శ్రీ సుబ్బారెడ్డికి 5 తేదీ నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిన కళ్యాణమహోత్సవం జరిగింది.

### చంద్రశేఖర్ — సరస్వతి

శ్రీ కొండగుంట శంకరయ్యగారి దౌహిత్రుడు (కీ. శే. మేలచూరు వెంకటసుబ్రహ్మణ్యంగారి పుత్రుడు) శ్రీ చంద్రశేఖర్‌కు, నెల్లూరు న్యాయవాది శ్రీ వాదూరి కళ్యాణసుందరంగారి పుత్రిక సౌభాగ్యవతి సరస్వతికి 6 తేదీ అన్నదాన సమాజంలో పాణిగ్రహణం జరిగింది.

### జయరామరెడ్డి — ఇందిరమ్మ

సూళ్లూరుపేట తాలూకా కోట పోలూరు వాసి; 1937 లో వెంకటగిరి రాజాను ఓడించి ఒకసారి, 1946 లో పోటీ లేకుండా మరొకసారి శాసనసభ్యులైన జమీన్‌రైతోద్యమ నాయకుడు; ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా, కేవలం రైతుగా వుంటున్న నిష్కళంక చరిత్రుడు, అందరికీ గౌరవ పాత్రుడైన శ్రీ ఐవైపూడి వెంకట

—కొరవ 10 వ పేజీలో



'విజయ' వివాహాలకు హాజరైన పెద్దలలో కొందరు: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు, మద్రాసు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాకాల వెంకటరాజమన్నారు, కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్రమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులు.

